# బాధితులకు అండగా ఉంటాం

■ నిర్మల్ ఎస్పీ ప్రవీణ్ కుమార్



చెక్కును అందజేస్తున్న ఎస్పీ ప్రవీణ్‌కుమార్

నిర్మల్ అర్బన్, డిసెంబర్ 16 : బాధిత కుటుంబాలకు పోలీస్ శాఖ అండగా ఉంటుందని నిర్మల్ ఎస్పీ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. అనారోగ్యంతో ఇటీవల మరణించిన కానిస్టేబుల్ శంకర్ కుటుంబానికి పోలీస్ భద్రత నుంచి మంజూరైన చెక్కును శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో కుటుంబీకులకు ఎస్పీ అందజేశారు. కుబీర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రిపుల్ ఐటీలో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న డీ శంకర్ జూలై 17న అనారోగ్యంతో మరణించాడు. తెలంగాణ పోలీస్ భద్రత పథకం ద్వారా బాధిత హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి మంజూరైన రూ.7 లక్షల 20 వేల చెక్కును ఆయన సతీమణి అనితకు అందించారు. కార్యక్రమంలో భద్రత సెక్షన్ ప్రసాద్, పోలీస్ అధికారుల సంఘం ప్రతినిధి విరసత్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా ఆలయ వార్షికోత్సవం



ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

నిర్మల్ అర్బన్, డిసెంబర్ 16 : జిల్లా కేంద్రంలోని హరిహర క్షేత్రం అయ్యప్ప ఆలయం నందు గల లలితా పరమేశ్వరి అమ్మ వారి ఆలయ 13వ వార్షికోత్సవాన్ని శనివారం వైభవంగా నిర్వహించారు. పంచామృత అభిషేకం, కుంకుమ పూజ, నూతన వస్త్రాలంకరణ ప్రత్యేక హోమం వంటి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం దేవేందర్ యాదవ్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నదాతను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ కోశాధికారి వేణుగోపాల్ రెడ్డి, గురుస్వామి నవయుగ మూర్తి, శంకర్ యాదవ్, సుంకరి మహేశ్, అభిలాష్, రామకృష్ణ, రంజిత్, అరుణ్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయానికి విరాళం



ఆలయానికి విరాళం అందిస్తున్న వైద్యులు

నిర్మల్ అర్బన్, డిసెంబర్ 16 : నిర్మల్‌లోని లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాసం పురస్కరించుకొని ప్రసాదం కోసం రూ. లక్ష విలువైన సరుకును వైద్యులు చిటికెశి శ్రీనివాస్, మాధవి శనివారం ఆలయ కమిటీ సభ్యులకు అందించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ ఆమెడ శ్రీధర్, ఈవో రంగు రవి కిషన్, ధర్మకర్తలు అయ్యన్నగారి శ్రీనివాస్, గంగాధర్, దేవేందర్ గౌడ్, రాజేశ్వర్, అనిల్, రామకృష్ణ, రమణ తదితరులున్నారు.

## నేడు గంజాల్ ఆలయంలో ప్రత్యేక పూజలు



ముస్తాబు చేసిన సత్యనారాయణస్వామి ఆలయం

సోన్, డిసెంబర్ 16 : సోన్ మండలం గంజాల్ గ్రామంలో లక్ష్మీ రమా సహిత సత్యనారాయణ స్వామి ఆలయ వార్షికోత్సవం ఆదివారం నిర్వహిస్తున్నట్లు వీడీసీ సభ్యులు, గ్రామస్తులు తెలిపారు. ఉదయం స్వామి వారికి మంగళహారతి, పుణ్య హావచనం, గరుడ కల్యాణం, హవనం, మధ్యాహ్నం 12 గంటలకు కల్యాణం అన్న దాన కార్యక్రమం ఉంటుందన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఆలయాన్ని అలంకరించారు.

## ఎంపీటీసీలకు నోటీసులు

సారంగాపూర్, డిసెంబర్ 16 : మండలంలోని ఆలూర్ గ్రామానికి చెందిన ఇన్‌చార్జి ఎంపీపీ పతాని రాధపై బీజేపీ ఎంపీటీసీలు అవిశ్వాసం ప్రకటించారు. జనవరి 6న ఉదయం 11 గంటలకు ఎంపీటీసీలకు ప్రత్యేక సమా వేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీ డీవో సరోజ తెలిపారు. శనివారం 14 మంది ఎంపీటీసీలు ప్రత్యేక సమావేశానికి హాజరు కావాలని నోటీసులు అందజేసినట్లు పేర్కొన్నారు.

## తృటిలో తప్పిన ప్రమాదం

సోన్, డిసెంబర్ 16 : సోన్ మండలంలోని కడ్తాల్ గ్రామం వద్ద జాతీయ రహదారిపై ప్రైవేటు పాఠశాలకు చెందిన ఓ స్కూల్ బస్సును లారీ ఢీకొట్టింది. శనివారం ఉదయం మండలంలోని పాక్‌పట్ల, మాదాపూర్ నుంచి విద్యార్థులను నిర్మల్‌లోని పాఠశాలకు తీసుకొస్తుండగా జాతీయ రహదారిపై వెళ్తున్న లారీ టైర్ పేలి పాఠశాల బస్సును ఢీకొట్టింది. దీంతో బస్సు ముందు భాగంతో పాటు అద్దాలు ధ్వంసం కావడంతో అందులో ఉన్న విద్యార్థులు కేకలు వేశారు. డ్రైవర్ బస్సును రోడ్డు కిందికి దించడంతో ప్రమాదం నుంచి విద్యార్థులను కాపాడారు. విద్యార్థులకు చిన్న చిన్న గాయాలు కావడంతో నిర్మల్‌లోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.

## జిరాక్స్ మిషన్ అందజేత

మామడ(లక్ష్మణచాంద), డిసెంబర్ 16 : లక్ష్మణచాంద మండలం పీచర గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు ప్రముఖ వైద్యుడు జిరాక్స్ మిషన్‌ను శనివారం అందజేశారు. పీచర గ్రామానికి చెందిన డాక్టర్ ఎర్ర విమోదర్‌రెడ్డి భైంసాలో వైద్యులుగా సేవలందిస్తూ అక్కడే స్థిరపడ్డాడు. గ్రామంలోని పాఠశాలకు తన వంతుగా సహాయం అందించేందుకు ముందుకొచ్చి రూ.20వేల విలువైన జిరాక్స్ మిషన్‌ను విరాళంగా అందించారు. పాఠశాల హెచ్‌ఎం సాయికృష్ణ, ఉపాధ్యాయులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

## 19న జిల్లా స్థాయి పోటీలు

నిర్మల్ టౌన్, డిసెంబర్ 16 : తెలంగాణ అథ్లెటిక్ నిర్మల్ శాఖ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి అథ్లెటిక్ క్రాస్ కంట్రీ పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పద్మనాభ గౌడ్, శ్యాం తెలిపారు. నిర్మల్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పరుగు పందెంతో పాటు ఇతర పోటీలను జరుగుతాయని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## నేడు ఆరట్టు ఉత్సవం

సోన్, డిసెంబర్ 16 : సోన్ మండలం కడ్తాల్ ధర్మశాస్త్ర అయ్యప్ప ఆలయంలో ఆదివారం ఆరట్టు ఉత్సవం నిర్వహిస్తున్నట్లు గురు స్వామి నర్సారెడ్డి తెలిపారు. ఉదయం అయ్యప్ప ఆలయంలో అయ్యప్ప స్వామికి పూజలు నిర్వహించి స్వామి విగ్రహాలను సోన్ గోదావరి నదికి తీసుకెళ్తామని పేర్కొన్నారు. ఈ ఆరట్టు ఉత్సవానికి పెద్ద సంఖ్యలో అయ్యప్ప భక్తులు తరలిరానున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. మధ్యాహ్నం అయ్యప్ప స్వామికి పూజ, అన్నదానం నిర్వహిస్తామని పేర్కొన్నారు.

# విద్యాభివృద్ధికి తల్లిదండ్రులతో సమావేశాలు



హాజరైన విద్యార్థుల తల్లిదండ్రులు

మామడ(లక్ష్మణచాంద), డిసెంబర్ 16 : వడ్యాల్, బాబాపూర్ ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించిన సమావేశానికి మండల విద్యాధికారి మధుసూదన్, మండల నోడల్ అధికారి అశోక్ వర్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల అభివృద్ధికి తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి నెలా జరిగే సమావేశానికి తల్లి దండ్రులు హాజరుకావాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని, పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపాలని కోరారు. మొబైల్ ఫోన్లు, టీవీలకు దూరంగా ఉంచాలని కోరారు. ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వాసవి పాఠశాలకు అరుదైన అవార్డు




అవార్డు అందుకుంటున్న ప్రిన్సిపాల్

నిర్మల్ అర్బన్, డిసెంబర్ 16 : రాష్ట్రంలో నిర్మల్ వాసవి పాఠశాల ఐదో స్థానంలో ఉందని వాసవి పాఠశాల కరస్పాండెంట్ పోతారెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్‌లో ఈటీ- టెక్ కాన్ఫరెన్స్‌లో శనివారం నిర్వహించిన ఎగ్జిబిషన్ సెంటర్‌లో బ్రెయిన్‌ఫీడ్ వారు ట్రైల్ బ్లాజర్ 2023 స్కూల్ అవార్డును అందజేశారు. ఈ అవార్డును పాఠశాల ప్రిన్సిపాల్ సుహాసిని అందుకున్నారు. పాఠశాలలో కొత్త ఆవిష్కరణలు, ఉపాధ్యాయుల అంకితభావం వల్లే అవార్డు దక్కిందని తెలిపారు. కార్యదర్శి జగదీశ్‌రెడ్డి, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.



ప్రమోద్‌ను సన్మానిస్తున్న నాయకులు, ఫార్మాసిస్టులు

## ఫార్మసీ కౌన్సిల్ సభ్యుడికి సన్మానం

నిర్మల్ చైన్‌గేట్, డిసెంబర్ 16 : ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ ఎన్నికల్లో నిర్మల్‌కు చెందిన ఫార్మాసిస్టు నేరెళ్ల ప్రమోద్‌ను శుక్రవారం రాత్రి టీడీపీ అసోసియేషన్ సన్మానించింది. ఈ సందర్భంగా అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు టీ సంతోష్‌కుమార్ మాట్లాడుతూ వైద్యరంగంలో పారా మెడికల్ వృత్తుల బంధం అన్న దమ్ముల అనుబంధం లాంటిదన్నారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నేరెళ్ల హనుమంతు, ల్యాబ్ టెక్నీషియన్స్ జ్ఞానేశ్వర్, వెంకట్రావ్, ముత్యం, వెంకటస్వామి, అభిషేక్, రమేశ్, శివ, రమణ, వకీల్ ఉన్నారు.

**PUBLIC NOTICE**

All the general public hereby informed that **SHAIK NIZAM UDDIN S/o. MOHAMMED MASI UDDIN, Occ: Business, R/o. H.No.17-175, Naya Abadi Mudhole Village, R/M Mudhole, Dist. Nirmal** intended to deposit his title deeds of the over the property of the Open Plot No.30 in Sy.No.438 total admeasuring 1200.00 Sq feet=133.33 Sq yards=111.47 Sq.meters situated at Mudhole village and Mandal, Dist. Nirmal, Telangana State which is bounded by East:20' wide road, West: Plot No.31, North: 30' wide road and South: Plot No.41 At Present **SHAIK NIZAM UDDIN S/o. MOHAMMED MASI UDDIN** is intended to create **EQUI TABLE MORTGAGE** in favour of M/s. Shriram Finance Ltd., Branch: Bhainsa for the purpose of Small & Medium Enterprises loan.

As such if any person or persons have any interest or any other right or title over the said property can furnish their objections if any, for the said creation of mortgage, and if they have any claims with regard to title and have any documents related to the said property also can file and furnish the same at my office within a week days time from the publication of this notice. If any objections pertains to the said property raised after the said stipulated time, shall not be entertained and considered.
Hence this notice.

**Sd/- J.KRISHNA MOHAN RAO**, Advocate
Shastrinagar, Nirmal.Cell:9959298938.

**NOTICE TO SHOW CAUSE**
**(General form)**
**IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE AT NIRMAL**
**S.O.P. No. 4 OF 2023**

**Between:**
**Neerai Janaiah** **...Petitioner**
**AND**
**Jay Maharashtra Co-Operative Credit Society Ltd. Mumbai and another** **..Respondents**

To
Whomsoever it may be concerned
Whereas as the above Named petitioner made an application to this court for Succession Certificate by claiming an amount of Rs. 3,31,500/- from the respondent No.1 on the account of death of brother of the petitioner i.e., Neerati Kishan S/o. Late. Neerati Poshetti @ Poshanna, if anybody person has got any right are hereby wanted to appear in this court in person or by a pleader duly instructed on the 01-02-2024 at 10-30 A.M. to show cause of against the application failing which the said application will be heard and determined ex- parte.

**Sd/- D.RAJASHEKHAR,** Advocate,
Nirmal. Cell:7386416668.